# నవనాయక ఫలితాలు

## భవిష్య భారతం (2018-19)

**1. రాజు-రవి:-** రవికి రాజ్యాధిపత్యం రావడం వల్ల రాజకీయాల ప్రాముఖ్యత చాలా పెరుగుతుంది. కులమతవర్గ వైషమ్యాలు పెరుగుతాయి. ఎవరికివారు వాళ్ళ కులం గురించి, వాళ్ళ మతం గురించి తప్ప సామూహిక ప్రయోజనాల గురించి ఆలోచించరు. ప్రభుత్వ ఆస్తులు, ధనం, గనులు, భూగర్భ సంపద, నదీ సంపద దోచుకోబడుతుంది. దేశ ఆర్థికపరిస్థితి దివాలా తీస్తుంది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల చేదు ఫలితాలు ఈ సంవత్సరం తెలుస్తాయి. సాంకేతిక పరిజ్ఞానం బాగా వృద్ధి చెందుతుంది. అది మానవ శ్రేయస్సుకు ఎంతగానో ఉపయోగపడుతుంది. అదేవిధంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎన్నో చేదు అనుభవాలకు కారణం అవుతుంది. రాజ్యాధిపత్యం రవికి రావడం చేత యుద్ధం సంభవించే అవకాశం ఉంది. లేకపోతే యుద్ధవాతావరణం అలుముకుంటుంది. పట్టణాలలో తీవ్ర వర్ష బీభత్సం, వాయు బీభత్సం విషాదానికి కారణం అవుతుంది. ప్రపంచదేశాల మధ్య విభేదాలు ప్రపంచ శాంతికి ఆటంకమవుతాయి. ప్రతిచోట రౌడీయిజం, సైబర్ నేరాలు, దౌర్జన్యాలు ఎక్కువవుతాయి. అవయవదానానికి ముందుకు వచ్చే దాతలు ఎక్కువవుతారు. ప్రజాజీవితంలో కోర్టులు మరింత ప్రాధాన్యతను సంతరించుకుంటాయి.



**2. మంత్రి-శని :-** రాజ్యాంగ వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎక్కువవుతాయి. ప్రభుత్వ ఉత్తర్వులకు వక్రభాష్యం చెప్పి స్వార్థం చూసుకునే అధికారులు ఎక్కువవుతారు. అధికారులు తమ బాధ్యతల్ని న్యాయబద్ధంగా నిర్వహించలేరు. నీచ రాజకీయాలు అధికమవుతాయి. నాయకులు హుందాగా ప్రవర్తించరు. వ్యవసాయదారులకు ఒడిదుడుకులు చోటుచేసుకుంటాయి. వన్యమృగ సంరక్షణకు వాతావరణ కాలుష్యం అరికట్టడానికి, పురాతన పశు సంపద కాపాడుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపరంగా గట్టిచర్యలు తీసుకోబడతాయి.



**3. సేనాధిపతి-శుక్రుడు :-** సేనాధిపత్యం శుక్రునికి వచ్చిన కారణం చేత రక్షణరంగం బలపడుతుంది. అద్భుతమైన వ్యూహాలు రచించి శత్రుదేశాలకు కొరకరాని కొయ్యగా తయారవుతుంది దేశం. సెక్యూరిటీ రంగంలో స్త్రీలు ప్రధాన పాత్ర పోషిస్తారు. చాలామంది స్త్రీలు ఈ సంవత్సరం ఐ.పి.ఎస్.కు ఎంపికవుతారు. మార్షల్ ఆర్ట్స్, షూటింగ్, డ్రైవింగ్, స్విమ్మింగ్, క్రికెట్, బ్యాడ్మింటన్ క్రీడారంగాలలో బాగా రాణిస్తారు. స్త్రీల మీద దౌర్జన్యాలు, దాడులు ఎక్కువవుతాయి. రక్షించవలసిన బాధ్యత కలిగినవారే స్త్రీలను మోసం చేస్తారు.



**4. సస్యాధిపతి-చంద్రుడు :-** భూముల ధరలు పెరుగుతాయి. కొన్నిచోట్ల వర్షాలు బాగా పడతాయి, కొన్నిచోట్ల పడవు. రైతుల ఆర్థిక బాధలు ఎక్కువవుతాయి. పొగాకు పరిశ్రమ దివాలా తీస్తుంది. వాణిజ్య పంటలకు మద్దతుధర లభించదు. తుపానుల వల్ల వచ్చే వర్షపాతం ఉపయోగపడినా నష్టం కూడా ఏర్పడుతుంది. వేరుశనగ మంచి దిగుబడి కలిగి ఉంటుంది. నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుల మందులు ఎక్కువవుతాయి. పాలు, వెన్న, నెయ్యి ధరలు పెరుగుతాయి. వ్యవసాయానికి తగిన ప్రతిఫలం ప్రశ్నార్థకమవుతుంది. భగవంతుని అనుగ్రహమే చాలా ముఖ్యమైనది. ఈ విషయాన్ని గ్రహించడం చెప్పదగిన సూచన.



**5. ధాన్యాధిపతి-రవి :-** అన్నదాన సత్రాలు చక్కగా నడుస్తాయి. చాలామంది గో పూజ పట్ల, అన్నదానాల పట్ల ఎక్కువ శ్రద్ధ చూపిస్తారు. దుంప కూరలు, క్యాబేజీ, క్యారెట్, వేరుశనగ, వెల్లుల్లి, ఉల్లిపాయ, జీడిపప్పు, సుగంధద్రవ్యాలు, మెంతులు, మిరియాలు, కొత్తిమీర, గోంగూర, మామిడి, నువ్వుల నూనె, వేరుశనగ నూనె అధిక ధరలు కలిగి ఉంటాయి. మోసం చేసే వ్యాపారస్తుల్ని ప్రభుత్వం ఏమీ చేయలేక ప్రేక్షకపాత్ర వహిస్తుంది. ప్రకృతి సంపద కొల్లగొట్టి అమ్ముకునే గూండాలకు ముఖ్య రాజకీయ నాయకుల అండదండలు సంపూర్ణంగా లభిస్తాయి.



**6. అర్ఘ్యాధిపతి-శుక్రుడు :-** మద్యపాన వినియోగం అధికమవుతుంది. దేశ యువత ఏదో ఒక మత్తులో ఊగుతుంటారు. డ్రగ్స్ వాడకం గ్రామాలకు కూడా పాకుతుంది. 90% గంజాయి సిగరెట్లు విద్యార్థినీవిద్యార్థుల జీవితంలో ఒక భాగమవుతుంది. వ్యభిచారం, శృంగారం, స్వామీజీల బాగోతాలు అధికమవుతాయి. ప్రతి విషయంలోనూ స్త్రీల ఆధిపత్యం ఎక్కువగా ఉంటుంది. దొంగ స్వామీజీల జాబితాల్లో స్త్రీలు కూడా చేరి ప్రముఖ పాత్ర వహిస్తారు. కాషాయ వస్త్రాలు ధరించిన కొంతమంది స్త్రీలు భగవంతుని అవతారంగా చెప్పుకుంటారు. అడ్డమైన దారుల్లో ప్రజలను దోచుకుంటారు. ఇదేమని ప్రశ్నించిన వారికి అమ్మ సేవకుల చేతిలో దేహశుద్ధి జరుగుతుంది. స్త్రీల వల్ల దేశానికి అంతర్జాతీయ ఖ్యాతి లభిస్తుంది. ఎంతో ప్రజాదరణ కలిగిన ఒక స్త్రీ శాశ్వతంగా కనుమరుగవటం విషాదానికి దారితీస్తుంది.



**7. మేఘాధిపతి-శుక్రుడు :-** పట్టణాలలో మేఘాలు బాగా వర్షిస్తాయి. పిడుగుపాట్ల వల్ల, వడగళ్ళ వానవల్ల ప్రాణనష్టం సంభవిస్తుంది. మద్యపాన వినియోగం అధికమవుతుంది. పట్టణాలలో తీవ్ర వర్ష బీభత్సం, వాయు బీభత్సం విషాదానికి కారణం అవుతుంది. ప్రజలలో వ్యసనాలు ఎక్కువవుతాయి. దేశానికి వెన్నెముకగా నిలబడాల్సిన యువత నిర్వీర్యం



అవుతుంది. వ్యసనాలకు బానిసలవుతారు. దీనికి కారణం శత్రు దేశాల వ్యూహమేనని చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్నట్లు మనవాళ్ళు తెలుసుకుంటారు.

**8. రసాధిపతి - బుధుడు :-** రక్షణ వ్యవస్థ బలంగా ఉంటుంది. ఎటువంటి సవాళ్ళనైనా ధీటుగా ఎదుర్కోగల సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. రక్షణవ్యయం కూడా చాలా ఎక్కువగా ఉంటుంది. అధునాతనమైన ఆయుధాలు, విమానాలు, వార్‌షిప్పులు, సబ్‌మెరియన్స్ అన్నీ సంపూర్ణంగా కలిగి ఉంటాము. దేశసేవకు అంకితమైన అధికారుల సేవలు అందరి ప్రశంసలు పొందుతాయి. రక్షణమంత్రిగా ఉన్న గౌరవనీయులు నిర్మలాసీతారామన్ మంచి పేరు తెచ్చుకుంటారు. ఈ విషయాన్ని గత సంవత్సర పంచాంగంలో తెలియజేశాము. కారణాలు ఏవైనా సైన్య నష్టం జరుగుతుంది. ఇంతకుమించి రక్షణవ్యవస్థ గురించి చర్చించకూడదు, చెప్పకూడదు. ఇది జ్యోతిష్య శాస్త్ర నిబంధన.



**9. నీరసాధిపతి - చంద్రుడు :-** యువతీయవకులు మంచి విజయాలు సాధిస్తారు. అంతర్జాతీయ ఖ్యాతి మేధారంగంలో వస్తుంది. నిరుద్యోగులు ఎక్కువవుతారు. ఐ.టి రంగం బాగుంటుంది. యువతీయవకులకు చాలా సందర్భాలలో నిరాశ ఎదురవుతుంది. కుల, మత, ప్రాంతీయ ద్వేషాలు, పేదరికం యువత అభివృద్ధికి అడ్డం వస్తాయి. మంచి అవకాశాలు వచ్చినవాళ్ళు వాటిని సద్వినియోగం చేసుకోలేరు. ఎర్రబారిన మబ్బులతో పడమటి సూర్యాస్తమయం కర్ణుని మరణానంతరం అస్తమించిన సూర్యుడిని గుర్తు చేస్తుంది.



## ఓం నమశ్శివాయ వత్తులు

అత్యంత శుభప్రదమైన శివ పంచాక్షరీ మంత్రాన్ని జపిస్తూ ఈ వత్తులను తయారు చేస్తారు. ఈ వత్తులు సర్వదేవతా ప్రీతికరమైనవి. పూజలో ఈ వత్తులతో దీపారాధన చేయటం వల్ల మంచి ఫలితాలు సంప్రాప్తిస్తాయి. వందవత్తులతో దీపారాధన చేయవచ్చును. వెయ్యివత్తులతో, పదివేల వత్తులతో, లక్షవత్తులు, కోటివత్తులతో కూడా దీపారాధన చేయవచ్చు. ఇందువల్ల జీవితం, కుటుంబం క్రమక్రమంగా వృద్ధిలోకి వస్తుంది.

## శ్వేతార్క గణపతి

తెల్లజిల్లేడు వేరుతో చేసిన గణపతినే శ్వేతార్క గణపతి అని అంటారు. ఈ శ్వేతార్క గణపతికి పసుపు పూసి గంధం బొట్టుపెట్టి కుంకుమ పెట్టవలెను. ప్రతినిత్యం శ్రీ గణపతి అష్టోత్తరం చదివి-గరిక, బెల్లం ముక్క నివేదన పెట్టవలెను. లేని యెడల పచ్చిపాలు పంచదార కలిపి కూడా నివేదన పెట్టవచ్చును. ఈ శ్వేతార్క గణపతిని పూజ గదిలో ఉంచడం వలన వాస్తుదోషం, గ్రహదోషం, పిల్లల చదువులు అన్ని పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్విఘ్నంగా జరుగుతాయి. అవకాశం ఉన్నవాళ్ళు బియ్యం పిండి, బెల్లం, పచ్చిపాలు కలిపి చిన్నచిన్న ఉండ్రాళ్ళు చేసి నివేదన పెట్టిన చాలా మేలు కలుగుతుంది.

## హనుమాన్ వత్తులు

ఇది సుగంధ ద్రవ్యము. జువ్వాది వాసన చాలా బాగుంటుంది. పూజలలో ఉపయోగించదగినది. పసుపు, కుంకుమలతో జువ్వాదిని కలిపి పూజించవచ్చు. ఇది సర్వదేవతా ప్రీతికరమైనది. జువ్వాది పొడితో కూడా కుంకుమార్చన చేసినట్లుగా చేయవచ్చు. భగవంతుని అనుగ్రహము లభిస్తుంది. అమ్మవారిని ఈ జువ్వాదితో పూజిస్తే మంచి ఫలితాలు ఉంటాయి. అభిషేకంలో ఈ జువ్వాది పొడిని ఉపయోగించవచ్చు. శక్తి కలిగినవారు కస్తూరి, పునుగు, జువ్వాది వీటన్నిటితో దేవతార్చన చేయవచ్చు.

## ఎరుపు, పసుపు వత్తులు

ఎరుపు, పసుపు వత్తులతో దీపారాధన శ్రేష్ఠమైనది. ఎరుపు కుంకుమరాళ్ళతో ప్రత్తి మేళవించి రాట్నంతో వడికి వత్తులు చేయాలి. పసుపు చెట్టు ఆకులు, కొమ్మలతో ప్రత్తిని సాంగసాతలం చేసి తదుపరి వడకాలి. పసుపు చెట్టును పీకి ఈ పని చేయకూడదు. అన్ని రకముల దైవ కార్యక్రమములకు ఈ వత్తులు ఎంతో శ్రేష్ఠమైనవి.

## సిద్ధగంధం

ఇది గంధములలో శ్రేష్ఠమైనది. సిద్ధగంధము పూజకు విశేషమైనది. ఇది ధరించుటకు ఉత్తమమైనది. ఈ సిద్ధ గంధములో విశేషమైన మూలికల మిశ్రమం కలుస్తుంది. కృత్రిమమైన సువాసన ద్రవ్యాలు కలువవు.

## అష్టమూలికా గుగ్గిలం

పూజా కార్యక్రమాలలోనూ, శుక్ర, శని, మంగళవారాలలో ఇంట్లో గుగ్గిలం పొగవేయటం ఉత్తమము. ఇది దుష్టశక్తుల ఉద్వాసన, అపకారం చేసే క్రిమికీటకాదులు నశిస్తాయని సైంటిస్టులు కూడా తెలిపారు. సాధారణంగా ఉపయోగించే గుగ్గిలం కన్నా అష్టమూలికలతో మేళవించిన అష్టమూలికా గుగ్గిలం శ్రేష్ఠమైనది. వ్యాపార సంస్థలలోనూ, వాస్తు దోష పరిహారానికి ఈ గుగ్గిలం పొగ శ్రేష్ఠమైనది. తేడా స్పష్టంగా తెలుస్తుంది. ఇందులో ఆవుపేడ మిశ్రితం కలుస్తుంది. ఇందువల్ల రేడియేషన్ నుండి రక్షణ లభిస్తుంది. ఇందులో విశిష్టత ఇది.

## నల్ల వత్తులు

శని మహర్దశ, శని అంతర్దశ నడుస్తున్నవాళ్ళు ఈ వత్తులు ఉపయోగించవచ్చును. శనివారం పూజ, శని దగ్గర వెలిగించడం వలన మంచి ఫలితం ఉంటుంది. ఈ వత్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో, శ్రీ అయ్యప్ప స్వామివారి సన్నిధిలో కూడా వెలిగించవచ్చును. ఈ వత్తులు ఇంట్లో గానీ, దేవాలయాలలో గానీ ఉపయోగించ వచ్చును.

మీరు మరిన్ని జరగబోవు సంఘటనలు తెలుసుకోవాలంటే శుభతిథి పెద్ద పంచాంగము మరియు **www.mulugu.com** చూడండి. ప్రతిరోజు ఉ॥ 8-గం॥లకు స్టార్ మా టీవీలో రాశిఫలాలు కార్యక్రమం తప్పక చూడండి, కొన్ని విలువైన విషయాలు తెలుస్తాయి.


ముందుగానే తెలిపిన ములుగు సిద్ధాంతి
శంభోమహాదేవ
నవగ్రహ సంచార భాష్యాలు - 2017-2018
జరగబోవు సంఘటనలు
Gantala Panchangam, 2017 to 2018 Page No- 270, 272
❖ సైబర్‌నేరాలు సంచలనం
కోటానుకోట్లు దోపిడి.
మరో భారీ సైబర్ దాడి
భారత్ సహా పలు దేశాల్లో ప్రభావం
సాక్షి
నమస్తే తెలంగాణ
మరో సైబర్ దాడి
సైబర్ నేరగాళ్ల పైత్యం
ఈనాడు
వాన్నాక్రై తరహాలో పెట్యా వైరస్ ఎటాక్
యూరప్, అమెరికాలో సర్వర్లు డౌన్
భారత్‌కూ విస్తరించిన వైరస్


ముందుగానే తెలిపిన ములుగు సిద్ధాంతి
శంభోమహాదేవ
నవగ్రహ సంచార భాష్యాలు - 2017-2018
జరగబోవు సంఘటనలు
Gantala Panchangam, 2017 to 2018 Page No- 251
❖ పి.వి. సింధూ విజయయాత్ర కొనసాగుతుంది.
(గత సంవత్సరం చెప్పిన
ఈ జోస్యంలో మార్పులేదు.)
సింధు సిగన కొరియా కిరీటం
ఫైనల్లో ప్రపంచ చాంపియన్ ఒకుహారాపై విజయం
సియోల్‌లో తెలుగు తేజం పీవీ సింధు మెరిసింది. కొరియా ఓపెన్ సూపర్ సిరీస్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. ప్రపంచ చాంపియన్ నొజోమి ఒకుహారా (జపాన్)తో జరిగిన ఫైనల్లో సింధు 22-20, 11-21, 21-18తో గెలిచింది. కొరియా ఓపెన్ గెలిచిన తొలి భారతీయ ప్లేయర్‌గా సింధు రికార్డు సృష్టించింది. -స్పోర్ట్స్‌లో
సాక్షి
ఈనాడు
Bank of Baroda
బదులు తీర్చేసింది